క్లుప్తంగా

జాబ్ మేళాలో 22 మందికి ఉద్యోగాలు



జాబ్‌మేళాలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ

టెక్కలి: టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన జాబ్‌మేళాలో 22 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లభించాయి. కళాశాలకు చెందిన జేకేసీ కెరీర్ గైడెన్స్ సెల్, జీఎంఆర్ రక్షా సెక్యూరిటీ సంస్థ సంయుక్తంగా జాబ్‌మేళా నిర్వహించాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ మాట్లాడుతూ నిరుద్యోగ యువత కోసం నిర్వహిస్తున్న జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.సతీష్‌కుమార్, నిర్వాహకులు బి.ఝాన్సీ, జి.కస య్య తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు



మాట్లాడుతున్న ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి

కంచిలి: వేసవి నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి పేర్కొన్నారు. కంచిలి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. తాగునీటి సమస్యలపై పలు పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. పశువులు కూడా తాగునీరు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నాయని పేర్కొన్నారు. ఉపాధిహామీ పథకం నిధులతో నీళ్ల తొట్టెలను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించాలని పశువైద్యశాఖ ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు విడుదలైనట్లు మండల పశువైద్యాధికారి టి.శిరీష తెలిపారు. సమావేశంలో ఎంపీడీఓ డి.నీరజ, తహశీల్దార్ ఎంవీకేఎస్ రవి, మండల ప్రత్యేక ఆహ్వానితులు వజ్జ మృత్యుంజయరావు, దుర్గాసి ధర్మారావు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవ పాత్రో పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షకు విశేష స్పందన

ఇచ్ఛాపురం రూరల్: కేశుపురంలో శనివారం నిర్వహించిన ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆస్పత్రికి వెళ్లే అవసరం లేకుండా ప్రభుత్వం తమ గ్రామానికి వైద్య సిబ్బందిని పంపించి ఉచితంగా ఆరోగ్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించి మందులు అందించడంపై రోగులు హర్షం వ్యక్తం చేశారు. సుమారు 200 మంది రోగులు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారులు డాక్టర్ పి.దేవేంద్రరెడ్డి, డాక్టర్ రమ్యారెడ్డి తెలిపారు.

యువత రక్తదానం



రక్తదానం చేస్తున్న యువకులు

కాశీబుగ్గ: మైటీ సేవా సంస్థ రెండో వార్షికోత్సవం సందర్భంగా శనివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. 20 మంది యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు కోటపల్లి రాకేష్, కిడ్నీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ కూన మోహన్‌బాబు, డాక్టర్ రామ్‌నరేష్, సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా సత్యనారాయణ స్వామి విగ్రహ ప్రతిష్ట



సోంపేట: మండల కేంద్రం సోంపేటలో రమా లక్ష్మీసమేత సత్యనారాయణ స్వామి దేవాలయం, విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. మైలవరపు శ్రీనివాసరావు, సచ్చిదానంద సరస్వతి స్వామి, అక్కజ్యోషుల రమేష్‌శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహ ప్రతిష్ట చేశారు. వేలాది మంది భక్తులు దర్శించుకుని అన్న ప్రసాదం స్వీకరించారు. ఎమ్మెల్సీ నర్తురామారావు, ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, పార్టీ నాయకులు జెడ్పీటీసీ తడక యశోదమ్మ, తడక జోగారావు, ఇప్పిలి కృష్ణారావు, పిన్నింటి తిలక్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక బకాయిలు తక్షణమే చెల్లించాలి

కాశీబుగ్గ: ఉపాధ్యాయులకు సంబంధించి పీఆర్‌సీ, ఏపీజీఎల్ఐ, పీఎఫ్, డీఏ తదితర ఆర్థిక బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) జిల్లా కార్యవర్గం డిమాండ్ చేసింది. ఈ మేరకు పలాసలో శనివారం నిర్వహించిన ఆపస్ జిల్లా కార్యవర్గ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దుప్పల శివరాం, ప్రధాన కార్యదర్శి కీల సోమేశ్వరరావు, రాష్ట్ర ఇన్‌చార్జి టి.ఆనందరావు, రాష్ట్ర కార్యదర్శి డి.చలపతిరావు, జిల్లా కోశాధికారి సీహెచ్ రమణ, మాధవ పాత్రో తదితరులు పాల్గొన్నారు.

మేలు మర్చిపోవద్దు

మేలు చేసిన ప్రభుత్వాన్ని మర్చిపోవద్దని వైఎస్సార్ సీపీ నాయకులు ప్రజలకు విన్నవించారు. ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో శనివారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్ సీపీ శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ, పలాస ఎమ్మెల్యే అభ్యర్థి సీదిరి అప్పలరాజు, టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్‌లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

– సాక్షి నెట్‌వర్క్



పలాస: కేదారిపురంలో వైఎస్సార్ సీపీ నాయకుల ప్రచారం



ఇచ్ఛాపురం: 4,5 వార్డుల్లో కరపత్రాలను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి తదితరులు



సంతబొమ్మాళి: అంట్లవరంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్, జెడ్పీటీసీ వసంతరెడ్డి, తదితరులు



మందస: మఖరజోలలో తిలక్ సోదరుడు రమేష్ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటంతో ఊరేగింపు నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



మందస: బుడారిసింగిలో ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



మందస: పిల్లిబుడారిసింగిలో వృద్ధురాలికి ప్రభుత్వ సంక్షేమాన్ని వివరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



ఇచ్ఛాపురం రూరల్: ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలంటూ మహిళకు కరపత్రం అందిస్తున్న ఎంపీపీ బోర పుష్ప



వజ్రపుకొత్తూరు: దేవునల్తాడలో ఇంటింటి ప్రచారం చేస్తున్న మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఉత్తరపల్లి ఉదయ్‌కుమార్



వజ్రపుకొత్తూరు: జగన్నాథపురంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశవరావు, వైస్ ఎంపీపీ వంక రాజు, నేతలు



కోటబొమ్మాళి: చవితిపేటలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నూక సత్యరాజు, నాయకులు



వజ్రపుకొత్తూరు రూరల్: నగరంపల్లిలో నిర్వహించిన ప్రచారంలో సంతోషం వ్యక్తం చేస్తున్న మహిళలు

వైఎస్సార్ సీపీ విజయం ఖాయం



నూతన కమిటీలను సన్మానిస్తున్న టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్

టెక్కలి : సార్వత్రిక ఎన్నికల్లో టెక్కలి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ ఘన విజయం సాధిస్తుందని, సీఎం వైఎస్ జగన్ అన్ని వర్గాలకు అందజేసిన సంక్షేమ పథకాలపై మరో సారి ప్రజలకు గుర్తు చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని వైఎస్సార్‌సీపీ టెక్కలి అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో టెక్కలి టౌన్ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఎన్నికల్లో టెక్కలి టౌన్ నుంచి అత్యధికంగా వైఎస్సార్‌సీపీకే మెజారిటీ వస్తోందని, జగనన్న పాలనలో అన్ని వర్గాల వారికి అత్యధికంగా సంక్షేమ పథకాలు అందజేసిన నేపథ్యంలో మెజారిటీ మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పారు. అనంతరం వైఎస్సార్‌సీపీ మండల, టౌన్ కమిటీల్లో నియామకమైన వారిని సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ మహిళా అధ్యక్షురాలు చింతాడ మంజు, పార్టీ మండల అధ్యక్షుడు కె.అజయ్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు టి.కిరణ్, సర్పంచ్ జి.సుజాత, పీఏసీఎస్ చైర్‌పర్సన్ సత్తారు సత్యం, నాయకులు చింతాడ గణపతి, పి.చంటి, జేసీఎస్ ఎస్.మోహన్, ఎన్.సాబతో, ధవళ కృష్ణ, పి.హేమలత, మండల యువజన అధ్యక్షుడు ఆర్. మురళీరెడ్డి, వైస్ ఎంపీపీ పి.రమేష్, వర్తక సంఘం అధ్యక్షుడు వారణాసి గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఎన్నికల విధులు



టెక్కలి: మాట్లాడుతున్న కలెక్టర్ మన్‌జీర్ జిలానీ సమూన్. పక్కనే టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ ఖమర్



ఇచ్ఛాపురం: శిక్షణా తరగతులలో సూచనలిస్తున్న జేసీ నవీన్

టెక్కలి: సార్వత్రిక ఎన్నికల విధుల్లో సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల ప్రధాన అధికారి మన్‌జీర్ జిలానీ సమూన్ సూచించారు. శనివారం టెక్కలి నియోజకవర్గంలో పీఓ, ఏపీఓ సిబ్బందికి నిర్వహించిన ఎన్నికల విధుల వర్క్‌షాప్ శిక్షణా కార్యక్రమంలో పాల్గొని సలహాలు, సూచనలు అందజేశారు. పీఓ, ఏపీఓలు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. రీపోలింగ్‌కు అవకాశం లేకుండా విధులు నిర్వర్తించాలన్నారు. అనంతరం పలువురు ట్రైనీ సిబ్బంది ఎన్నికల విధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్, డీఎల్‌డీఓ అలివేలు, తహసీల్దార్లు బాలమురళీకృష్ణ, సత్యనారాయణ, లచ్చయ్యపాత్రుడు, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: ఎన్నికల ప్రక్రియలో అప్రమత్తంగా ఉంటూ రీపోలింగ్‌కి అవకాశం లేకుండా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ నవీన్ అధికారులకు సూచించారు. ఇచ్ఛాపురంలో రిటర్నింగ్ అధికారి సుదర్శన్ దొర ఆధ్వర్యంలో పీఓ, ఏపీఓలకు శిక్షణా తరగతులు నిర్వహించారు. 940 మంది సిబ్బంది హాజరయ్యారు.

ఉత్సాహంగా రన్ ఫర్ జీసస్



మందస: రన్ ఫర్ జీసస్ నిర్వహిస్తున్న దృశ్యం



ఇచ్ఛాపురం: ర్యాలీలో పాల్గొన్న క్రిస్టియన్లు

మందస/ఇచ్ఛాపురం/సోంపేట: మందస పట్టణంలో శనివారం క్రైస్తవులంతా కలిసి ర్యాలీ నిర్వహించారు. గుడ్ ఫ్రైడే ఈస్టర్ పండగలు సందర్భంగా రన్ ఫర్ జీసస్ పేరిట నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు రెవ.డా.బిషప్, డీఎస్‌వీఎస్ కుమార్, రెవ.ఎస్.ఇశ్రాయేల్, రెవ.ఎస్.జాయ్ ప్రసాద్, పాస్టర్లు డి.శ్రీకర్, ఎస్.మధు, అంద్రేయ లిమ్మా, ఫ్రాన్సిస్, బి.రాజు తదితరులు పాల్గొన్నారు. ఇచ్ఛాపురం మండలం, మున్సిపాలిటీకి చెందిన క్రిస్టియన్లు ఎంపీడీఓ కార్యాలయం నుంచి మెయిన్ రోడ్డు మీదుగా శ్రీసురంగి రాజాక్రీడామైదానం వరకు ర్యాలీ నిర్వహించారు. పాస్టర్ ప్రవీణ్‌కుమార్, రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ సెల్ జాయింట్ సెక్రటరీ ప్రత్తి విజయ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు ప్రత్తి అన్వేష్, పాస్టర్స్ ఫెలోషిప్ గౌరవ అధ్యక్షుడు ఎలియా, అధ్యక్షుడు ప్రభుదాస్, సుందర్‌రాజు, ఎం.పాల్, బిమ్మె బెహరా, షాలేమ్, ప్రకాష్‌రావు, వజ్రపు వెంకటేష్, జోష్‌కుమార్, కిరణ్ కుమార్, దిలీప్ పాల్గొన్నారు. సోంపేట పట్టణంలోనూ ర్యాలీ నిర్వహించారు. సిమ్‌చర్చి డైరెక్టర్ ఎస్.కె.పాణి, సాగర్ మ్యూజికల్ డైరెక్టర్ వి.డి.సాగర్, పాస్టర్ ఇ.దానియేల్ పాల్గొన్నారు.



సోంపేట: రన్‌ఫర్ జీసస్‌లో పాల్గొన్న క్రైస్తవులు

ఘనంగా కొత్తమ్మతల్లి ఆలయ ప్రతిష్టాపన



ఆలయ సన్నిధిలో పేరాడ తిలక్, దువ్వాడ శ్రీనివాస్

కోటబొమ్మాళి: చీపుర్లపాడులో కొత్తగా నిర్మించిన కొత్తమ్మతల్లి ఆలయ ప్రతిష్టాపన శనివారం సర్పంచ్ నేతింటి అప్పలస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్, ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దుబ్బ వెంకటరమణారావు, నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రోణంకి మల్లేశ్వరరావు, ఎంపీటీసీ బొడ్డు అప్పన్న, కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరాజు, జేసీఎస్ ఇన్‌చార్జి జి.నాగభూషణరావు, నాయకులు బమ్మిడి గణపతి, రాంపాత్రుని రంగారెడ్డి, అల్లు కళ్యాణి, రెడ్డి లక్ష్మణ, హెచ్.దాలయ్య పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

టెక్కలి: ఏపీటీఎఫ్ (1938) టెక్కలి మండల శాఖ కమిటీను శనివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా జి.ప్రసాదరావు, గౌరవ సలహాదారునిగా ఎ.చిట్టెన్న, ప్రధాన కార్యదర్శిగా వి.ఆదినారాయణ, అధ్యక్షునిగా ఎస్.సురేష్‌కుమార్, అదనపు కార్యదర్శిగా డి.కె.చక్రవర్తి, సహాధ్యక్షునిగా బి.కృష్ణారావు, కార్యదర్శులుగా జె.లోకు, ఉపాధ్యక్షులుగా ఎ.నారాయణమూర్తి, కె.చిన్నారావు, బి.వానయ్య, ఎస్.మోహన్, జిల్లా కౌన్సిలర్లుగా బి.అప్పారావు, బి.జోగారావు, ఐ.గణపతి, కె.చిన్నారావు, బి.వెంకట్రావు తదితరులను ఎన్నుకున్నారు.

టీడీపీ ప్రచారంలో ఎండీఎం సహాయకురాలు



ప్రచారంలో పాల్గొన్న నీలమ్మ

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు సూదికొండలో తెలుగుదేశం పార్టీ నాయకుల ప్రచారంలో సూదికొండ ప్రాథమికోన్నత పాఠశాల మధ్యాహ్న భోజన పథకం ఆయా బలగ నీలమ్మ పాల్గొనడం కోడ్ ఉల్లంఘన కింద వస్తుందని పలువురు విమర్శిస్తున్నారు. ఈ విషయమై స్థానిక నాయకులు ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహాల ప్రతిష్ట

సోంపేట: సోంపేటలోని నేతాజీనగర్‌లో అభయాంజనేయ, నేతాజీ సుబాష్ చంద్రబోష్ విగ్రహాల ప్రతిష్టాపన శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కాళీమాత సేవా సమితి ఔదార్యం



కవిటి: ఇచ్ఛాపురం మండలం కేశుపురం కేంద్రంగా పనిచేస్తున్న కాళీమాత సేవాసమితి సభ్యులు బొరివంక గ్రామానికి చెందిన దుద్ది లక్ష్మణమూర్తికి ఆర్థిక సాయం అందించి ఆదుకున్నారు. ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేసిన లక్ష్మణమూర్తి ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడటం, చికిత్స కోసం డబ్బులు లేకపోవడంతో రూ.12,000 ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు సూరు గంగరాజు, కార్యదర్శి గుజ్జు భీమరాజు రెడ్డి, సలహాదారుడు గుప్పి కుమారస్వామి, సూరు మన్మథరావు, దున్న చిరంజీవి, మన్యాల జానకిరావు, ధర్మరాజు పాల్గొన్నారు.

వెల్లువెత్తిన ఓటు చైతన్యం

టెక్కలి/కంచిలి/కవిటి/ఇచ్ఛాపురం రూరల్/సోంపేట/నందిగాం: ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరుతూ శనివారం టెక్కలి, ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల వ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల మహిళలు ర్యాలీలు, మానవహారాలు నిర్వహించారు. నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని నినాదాలు చేశారు. ఆయా కార్యక్రమంలో టెక్కలి ఎంపీడీఓ విజయలక్ష్మి, ఏపీఎం నారాయణరావు, సిబ్బంది పద్మ, వరద రాజులు, కంచిలి సెక్టోరల్ అధికారులు ఎస్.శివరాంప్రసాద్, బి.ధనుంజయ, ఎస్. శివరాంప్రసాద్, ఏపీఎం పి.ఉమారాణి, కవిటి ఏపీఎం కె.గోవింద్, ఇచ్ఛాపురం ఏపీఎం సనపల ప్రసాదరావు, సోంపేట వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి, ఏపీఎం రమణమ్మ, నందిగాం ఎంపీడీఓ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కాశీబుగ్గ: పలాస 33–11 కేవీ సబ్‌స్టేషన్ నిర్వహణ పనుల నేపథ్యంలో ఆదివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు శాసనం, మొగిలిపాడు, కేటీ రోడ్డు, అన్నపూర్ణ ఆశ్రమం ఏరియా, కంచర వీధి, పెద్ద వీధి శ్రీనివాస్‌నగర్, ఉదయపురం, సీతారాంనగర్, వాసుదేవపేట, హడ్కోకాలనీ, శివాజీనగర్, సూదికొండకాలనీ, వివేకానందకాలనీ, గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పలాస డివిజన్ ఈఈ జి.ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.